teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 136 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 8 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## పాత నోట్ల మార్పిడిపై ఫేక్ న్యూస్

- ఆర్బీఐ కొత్త రూల్స్ ప్రకటించిందనేది అవాస్తవం
- రూ.500, 1,000 నోట్లను మార్చుకునేందుకు వీలు లేదు
- క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం




02



## రహదారులపై జంతువుల సంచారంపై
# సుప్రీం అసంతృప్తి

- ప్రమాదాలకు కారణం అమవుతున్న కుక్కలు, ఆవులు
- ప్రాణ భద్రతకు ముప్పుగా వ్యాఖ్య
- చర్యలకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్‌హెచ్ఏఐకి ఆదేశం

02

దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, హైవేలపై కుక్కలు, ఆవులు, ఇతర జంతువులు తిరగడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ జంతువుల సంచారం వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల ప్రాణ భద్రతకు ఇది ముప్పుగా మారిందని కోర్టు వ్యాఖ్యానించింది. వెంటనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కలిసి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.



### డిసెంబర్ 19 నుంచి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్

- రూ.30 లక్షలు విడుదల చేసిన ప్రభుత్వం
- టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

.. వివరాలు 2లో



### బండి సంజయ్‌పై ఈసీకి ఫిర్యాదు

- సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల ఆరోపణ
- బండి సంజయ్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని పీసీసీ డిమాండ్

.. వివరాలు 2లో

## తమాషాలు చేస్తే
# తాట తీస్తా..

### ప్రైవేటు కాలేజీల బంద్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

- విద్యార్థులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు
- విద్యను వ్యాపారం చేస్తే ఊరుకోం
- విడతల వారీగా నిధులు విడుదల చేస్తామని సీఎం హామీ



హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రకటించిన బంద్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషాలు చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. విడతల వారిగా

మిగతా 2 లో



### అభివృద్ధి చూసి ఓటేయండి

రాష్ట్రానికి బీఆర్ఎస్, బీజేపీల ద్వారా ఒరిగింది శూన్యం

2

అప్పుల కుప్పగా మార్చారు
జూబ్లీహిల్స్ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన



## ఉన్నత విద్యాసంస్థల
# బంద్ విరమణ

- డిప్యూటీ సీఎం భట్టితో "విద్యాసంస్థల చర్చలు సఫలం"
- రూ.900 కోట్లు విడుదలకు ప్రభుత్వం అంగీకారం
- మూడు రోజుల్లో రూ.600 కోట్లు విడుదల చేస్తామని భట్టి హామీ
- చాలాసేపు హైడ్రామా తరువాత ఫలించిన చర్చలు

హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. చాలాసేపు హైడ్రామా తర్వాత చర్చలు ఫలించాయి. దీంతో నేటి నుంచి తెలంగాణలో యథావిధిగా విద్యాసంస్థలు తెరుచుకోనున్నాయి. ఇదిలా ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ హయాంలో రీయింబర్స్‌మెంట్ స్కీమ్ ప్రారంభమైంది. ఆ తరువాత సీఎంగా పనిచేసిన రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ ఈ స్కీమ్‌ను కొనసాగించారు. ఎప్పటి బిల్లులు అప్పుడే రిలీజ్ చేసేవారు. అయితే రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ సైతం స్కీమ్‌ను కొనసాగించారు. కానీ బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరిగినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాలేజీల మేనేజ్‌మెంట్స్ నోరు విప్పకుండా మౌనంగా భరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత యాజమన్యాలు ప్రభుత్వానికి

మిగతా 2 లో




## సైబర్ నేరస్తుల ఆట కట్టించేందుకు
# భారీ ఆపరేషన్

- ఒక్క నెలలో 55 మంది అరెస్ట్, రూ.62 లక్షలు రికవరీ
- అక్టోబర్ నెలలో 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- నేరస్తుల ఖాతాల్లో రూ.107 కోట్ల లావాదేవీలు గుర్తింపు
- ప్రభుత్వ అధికారుల పేరుతో వచ్చే మెసేజ్‌లు నమ్మవద్దు
- ప్రజలకు హైదరాబాద్ పోలీసుల సూచన

హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సైబర్ నేరస్తుల ఆట కట్టించేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఒక్క అక్టోబర్ నెలలోనే 55 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ మేరకు ప్రెస్ నోటీ రిలీజ్ చేశారు. 196 ఎఫ్ఐఆర్ లను నమోదు

మిగతా 2 లో

## ఏడేళ్ల తర్వాత రికార్డు స్థాయి చలి

- వణికిపోతున్న ప్రజలు, మరింత పెరిగే అవకాశం
- వాతావరణ అధికారులు హెచ్చరికలు జారీ

తెలంగాణ బ్యూరో, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఈ సంవత్సరం అన్ని కాలాలు అధికంగా ఉన్నాయి. ఎండాకాలం తీవ్రమైన ఎండలు దంచికొట్టగా, వర్షాకాలం ఎన్నడూ ఊహించని స్థాయిలో భారీ వర్షాలు



మిగతా 2 లో




## కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఉప ఎన్నిక నిర్వహించాలి

- అధికార దుర్వినియోగం, కోడ్ ఉల్లంఘనలపై అభ్యంతరం
- ఓటర్లలో అధికంగా మహిళలే.. మహిళా అధికారులను నియమించాలి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఈసీకి బీఆర్ఎస్ ఫిర్యాదు
- దొంగ ఓట్లపై బీఆర్ఎస్ ఆందోళన

తెలంగాణ బ్యూరో, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక అంశంపై



## ఢిల్లీ, ముంబై విమానాశ్రయాల్లో కుప్పకూలిన ఏటీసీ వ్యవస్థ

స్తంభించిన విమాన రాకపోకలు, ప్రయాణికుల ఆందోళన

05

## హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం
# వీడాలి

- మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎక్స్ ఖాతా వేదికగా కేటీర్ ఆసక్తికర పోస్ట్

హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రానికి, హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం వీడాలి మళ్లీ కేసీఆర్ రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శు క్రవారం ఆయన తన



# రహదారులపై జంతువుల సంచారంపై “సుప్రీంకోర్టు అసంతృప్తి”

న్యూ ఢిల్లీ, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, హైవేలపై కుక్కలు, ఆవులు, ఇతర జంతువులు తిరగడంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ జంతువుల సంచారం వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల ప్రాణ భద్రతకు ఇది ముప్పుగా మారిందని కోర్టు వ్యాఖ్యానించింది. వెంటనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కలిసి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైవేలు మరియు ఎక్స్‌ప్రెస్‌వేలు సురక్షితంగా ఉండేలా సరిహద్దు కంచెలు ఏర్పాటు చేయడంతో పాటు జంతు నియంత్రణ చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు అమలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా తిరుగుతున్న కుక్కలు, ఆవులు, ఇతర జంతువులను వెంటనే తొలగించాలన్న సుప్రీం కోర్టు ఈ ఆదేశాలపై సంబంధిత అధికారులు వివరాలతో కూడిన స్థితిగతుల నివేదిక సమర్పించాలని ఆదేశించింది.



## డిసెంబర్ 19 నుంచి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్



హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీ సంస్థ ద్వారా డిసెంబర్ 19 నుంచి 21 వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.30 లక్షలు విడుదల చేసినట్లు వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈమేరకు జీవో విడుదల చేసింది. అలాగే హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమంలో అవార్డు ఫంక్షన్ నిర్వహణ కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో 8 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. అవార్డుల పునర్వ్యవస్థీకరణ కమిటీ చైర్మన్‌గా దర్శకుడు దశరథ్ నియామకం అయ్యారు. సభ్యులుగా దర్శకుడు హరీశ్ శంకర్, కళాకారుడు బలగం వేణు, పీజీ వినోద్, రాహుల్ సిప్లిగంజ్, చరణ్ అర్జున్, లక్ష్మీలను నియమించారు. టీజీఎఫ్డీసీఎల్ ద్వారా ఈ అవార్డుల కార్యక్రమం నిర్వహించనున్నారు.

## బండి సంజయ్‌పై ఈసీకి ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఈసీకి ఫిర్యాదు చేసింది కాంగ్రెస్. గురువారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీసీసీ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసింది. గురువారం బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో సీఎంను దొంగగా సంభోదించారని ఫిర్యాదులో పేర్కొంది. కాగా గురువారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బోరబండలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కేంగ్రెస్ గెలిస్తే తులం బంగారం ఇవ్వడం కాదు ఉన్న బంగారం కూడా లాక్కుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ కుటుంబాన్ని ఒక్క అవినీతి కేసులో కూడా జైల్లో పెట్టలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నాయని హాట్ కామెంట్స్ చేసారు.

## ఏడేళ్ల తర్వాత రికార్డు స్థాయి చలి

మొదటి పేజీ తరువాయి

కురిశాయి. ఈ క్రమంలో ఈసారి నవంబర్ నెలలో గత ఏడు సంవత్సరాల తర్వాత రికార్డు స్థాయి చలి నమోదు కానుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరిగి ప్రజలు వణికిపోతున్నారు. రాబోయే రోజుల్లో ఈ చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన మొంతా తుఫాను ప్రభావంతో ఈశాన్య రుతుపవనాల దిశ పూర్తిగా మారి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సాధారణ వర్షపాతం తగ్గిపోయింది. అదే సమయంలో, వాతావరణ వ్యవస్థలో ఎంజేఓ అణచివేత దశలో ఉండటంతో రాబోయే 10-15 రోజుల పాటు పొడి వాతావరణం కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో రాత్రి వేళల్లో తీవ్ర చలి గాలులు వీచే అవకాశం ఉంది. వాతావరణ నిపుణులు ఒక దశలో తీవ్రమైన వర్షాలు కురిస్తే, ఆ తర్వాతి దశలో పొడి వాతావరణం తప్పదనే పాఠం ఈ సీజన్ మనకు చెబుతోంది అని ప్రజలు చలి ప్రభావానికి సిద్ధంగా ఉండాలని వారు సూచించారు.

## కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఉప ఎన్నిక నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది బీఆర్ఎస్. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె ఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావులు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి, మంత్రులు కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని వారు కోరారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించాలని ఈసీని కోరారు బీఆర్ఎస్ ఎంపీలు. జూబ్లీహిల్స్‌లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడ మహిళా అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. అలా జరగని పక్షంలో దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందనే విషయాన్ని సీఈసీకి తెలిపినట్లు మీడియాకు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి స్పష్టంచేశారు.

## సైబర్ నేరస్తుల ఆట కట్టించేందుకు భారీ ఆపరేషన్


మొదటి పేజీ తరువాయి

చేశారు. సైబర్ నేరస్తుల మాయలో పడి సొమ్ము పోగొట్టుకున్న బాధితులకు రూ.62.34 లక్షలను తిరిగి అప్పగించారు. అలాగే నేరస్తులకు చెందిన 61 బ్యాంక్ అకౌంట్లలో రూ.107 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. అరెస్టైన సైబర్ నేరస్తులపై దేశవ్యాప్తంగా 136 కేసులున్నట్లు తెలిపారు. వీటిలో 45 కేసులు తెలంగాణలోనే




నమోదయ్యాయని పేర్కొన్నారు. ఏపీలో ఫేక్ ట్రేడింగ్ యాప్ తో రూ.24.17 లక్షలు దోచుకున్న వ్యక్తితో పాటు హైదరాబాద్ లో 62 ఏళ్ల వృద్ధుడి వద్ద నుంచి రూ.1.07 కోట్లు దోచుకున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ వ్యక్తి తన మొబైల్ ను పోగొట్టుకోగా ఆ మొబైల్ నుంచీ రూ.1.95 లక్షలను కాజేసిన నేరస్తుల్ని అరెస్ట్ చేశారు. అలాగే ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా ఫ్రాడ్ ద్వారా 33 సైబర్ మోసాలు జరిగినట్లుగా గుర్తించామని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితుల నుంచి 31 మొబైల్స్, 14 చెక్ బుక్స్, 9 డెబిట్ కార్డులు, 2 ల్యాప్ టాప్స్, 3 షెల్ కంపెనీ స్టాంప్స్, 2 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అధికారుల పేరుతో ఉన్న ప్రొఫైల్స్ నుంచి వచ్చే మెసేజులను నమ్మి మోసపోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. అలాగే తెలియని సోషల్ మీడియా పెట్టుబడి గ్రూపుల్లో చేరవద్దని, ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింక్స్ వంటి వాటిని ఓపెన్ చేయవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబిఐ, ఆర్బీఐ, ఈడీ, కస్టమ్స్, న్యాయవ్యవస్థ, సైబర్ క్రైమ్ పోలీసులు, నార్కోటిక్స్ బ్యూరో, FedEx, BSNL, TRAI లేదా ఇలాంటి ఏజెన్సీల నుండి వస్తున్నట్లు చెప్పుకునే బెదిరింపు వీడియో కాల్స్ లేదా సందేశాలు వచ్చినప్పుడు ప్రజలు భయపడవద్దని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్ లు వచ్చినపుడు 1930 హెల్ప్ లైన్ నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఢిల్లీ, ముంబై విమానాశ్రయాల్లో కుప్పకూలిన ఏటీసీ వ్యవస్థ



**స్తంభించిన విమాన రాకపోకలు, ప్రయాణికుల ఆందోళన**

**ఆటోమేషన్ వైఫల్యానికి మాల్‌వేర్ చొరబాటే కారణమా?**

**సర్వీస్ పునరుద్ధరణకు తీవ్ర ప్రయత్నం**

న్యూ ఢిల్లీ, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లోని ఎయిర్ పోర్టుల్లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థ కుప్పకూలింది. దీంతో విమానాల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఢిల్లీ, ముంబై ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికుల రద్దీ ఏర్పడింది. విమానాల రాకపోకలు ఆగిపోవడంతో ఏం జరిగిందో తెలియక అయోమయంలో ఉన్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో 500కి పైగా విమానాలు ఆలస్యం కావడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే షెడ్యూల్ చేసిన విమానాలను కూడా అధికారులు రద్దు చేశారు. ఏరోనాటికల్ మొబైల్ శాటిలైట్ సర్వీస్ ను పునరుద్ధరించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఏటీసీ పై సైబర్ అటాక్ జరగడంతోనే ఆటోమేషన్ వైఫల్యం జరిగినట్లు అనుమానిస్తున్నారు. మాల్ వేర్ చొరబాటును సాఫ్ట్వేర్ సహాయంతో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

## పాత నోట్ల మార్పిడిపై ఫేక్ న్యూస్



న్యూ ఢిల్లీ, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): 2016లో కేంద్ర ప్రభుత్వం రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే రద్దయిన ఈ నోట్లు మళ్ళీ మార్చుకునేందుకు ఆర్బీఐ కొత్త రూల్స్ ప్రకటించిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. రద్దయిన పాత నోట్లు ఇప్పుడు మార్చుకునేందుకు వీలు లేదని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో వస్తున్నా వార్తలు ఫేక్ ప్రచారమని పిబ్ ఫ్యాక్ట్ చెక్ స్పష్టం చేసింది. ఆర్బీఐ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదని పేర్కొంది. తప్పుడు సమాచారాన్ని ఫార్వర్డ్ చేయొద్దని ప్రజలకు సూచించింది. నోట్లకు సంబంధించిన ఏ సమాచారాన్నైనా https://rbi.org.in నుంచి తెలుసుకోవాలని ప్రజలకు సూచించింది.

## తమాషాలు చేస్తే తాట తీస్తా..

మొదటి పేజీ తరువాయి



నిధులు విడుదల చేస్తామని, విద్యార్థులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని చెప్పారు. విద్యను వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే కళాశాలలైనా, రాజకీయ పార్టీలైనా ఉపేక్షించేది లేదన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాకనే కొత్తగా సమస్యలు వచ్చినట్టు అంతకు ముందు ఈ సమస్య లేనట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఏ రాజకీయ పార్టీలతో అంటకాగుతున్నారో తెలుసుకోలేనంత తెలివి తక్కువ వాళ్లం కాదన్నారు. బ్లాక్ మెయిల్ చేస్తామంటే ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. సంఘాలు అంటూ పైరవీల కోసమే వస్తున్నారని ఆరోపించారు. అరోరా కాలేజీ రమేష్‌కి ఎన్ని అనుమతులు ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహకరించాల్సిన వాళ్లే కాలేజీలు బంద్ చేశారన్నారు. వచ్చే ఏడాది ఎన్ని డొనేషన్లు తీసుకుంటారో చూద్దామని అన్నారు. రేపు ఫీజులు అడగకుండా ఉంటారా? అని ప్రశ్నించారు.

## అభివృద్ధి చూసి ఓటేయండి

హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ ఓటర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్షరాల రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారని అన్నారు. రూ.16 వేల మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణను ఈ దుస్థితికి తెచ్చారని అన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఆ తర్వాత టీడీపీ హయాంలో ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందింది తప్ప గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మెట్రో రైలు, ఔటర్ రింగ్ రోడ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఇలా చెప్పుకుంటూ పోతే హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు రావడానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే అని చెప్పారు. బీఆర్ఎస్‌తో పాటు బీజేపీతో కూడా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు గంగలో కలిపారని అన్నారు. కేటీఆర్ రాజకీయ భవిష్యత్ బాగుండాలనే రాష్ట్రంలో కొత్త సచివాలయం కట్టారు? తప్ప రాష్ట్రం కోసం కాదని ఈ కొత్త సచివాలయం కట్టాల్సిన అర్జెన్స్ ఏముండే అని అన్నారు. ప్రతిపక్షాలపై నిఘా పెట్టేందుకే కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారని విమర్శించారు. పదేళ్లలో తెలంగాణకు ఏం తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చి నగరం మొత్తం అతలాకుతలం అయినా కూడా కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా తేలేదని అన్నారు. ఫ్యూచర్ సిటీని, మెట్రో విస్తరణను, ఎలివేటెడ్ కారిడార్‌ను కుట్రపూరితంగా బ్యాడ్ బ్రదర్స్ అయిన కేటీఆర్, కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వీరిద్దరిని హైదరాబాద్ ప్రజలు బ్యాడ్ బ్రదర్స్‌లాగే పరిగణిస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కొల్లగొట్టి కేసీఆర్ కుటుంబం వేల కోట్లు సంపాదించింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అక్రమ సంపాదనతో ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకున్నారని ఆరోపించారు. నిరుద్యోగులను కూడా పదేళ్ల పాటు ఎంతో ఇబ్బంది పెట్టారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఉద్యోగాల మీద కూడా తప్పుడు ప్రచారం చేస్తారని బహిరంగంగా ఎల్బీ స్టేడియంలో ఇచ్చామని అన్నారు. కేసీఆర్ తెలంగాణకు చేసింది ఒక్కటే తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కల్చర్ పెంచడం అన్నారు. కంటోన్మెంట్‌లో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. జూబ్లీహిల్స్‌లో కూడా అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండూ కలిసి కుట్రపూరితంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నాయి కాబట్టే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలని బలంగా కోరుతున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేటీఆర్ అనే ఒక విషపురుగుకు కిషన్ రెడ్డి ఎందుకు లొంగిపోయాడో తెలియడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఉన్నత విద్యాసంస్థల బంద్ విరమణ

మొదటి పేజీ తరువాయి

డెడ్ లైన్ విధించి, చివరికి కాలేజీల బంద్ కొనసాగిస్తున్నాయి. తాజాగా శుక్రవారం కాలేజీ యాజమాన్యాలతో డిప్యూటీ సీఎం భట్టి చర్చించి ఒప్పించారు. మొత్తం రూ.900 కోట్లు విడుదల చేసేందుకు అంగీకరించారు. వచ్చే మూడు రోజుల్లో రూ.600 కోట్లు విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారు. దీంతో విద్యాసంస్థల యాజమన్యాలు శాంతించాయి.

## హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం వీడాలి



మొదటి పేజీ తరువాయి

ఎక్స్ ఖాతా వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. 2014 నుంచి 2023 వరకూ కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగర అభివృద్ధి అప్రతిహతంగా కొనసాగిందన్నారు. ఐటీ రంగం నుండి ఫార్మా రంగం వరకు అన్ని రంగాలు పరుగులు తీశాయని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు వెల్లువెత్తాయని, శాంతి భద్రతల నుండి పర్యావరణ పరిరక్షణ వరకు అన్నీ అద్భుతంగా నిర్వహించామని పేర్కొన్నారు. తమ హయాంలో నగర పౌరులందరికీ ఆ అభివృద్ధి ఫలాలు అందాయని, హైదరాబాద్ కీర్తి పతాక విశ్వ యవనికపై రెపరెపలాడిందని కొనియాడారు. కానీ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మన నగరం మసకబారిందని విమర్శించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. రాష్ట్రానికి, హైదరాబాదుకు పట్టిన ఈ గ్రహణం వీడాలని, మళ్లీ కేసీఆర్ రావాలని పిలుపునిచ్చారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





తాడ్వాయి, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి పని వివరాలను ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాకార మండపం, గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్నీ పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. మేడారం చేరుకున్న రాతి కట్టడాలకు సంబంధించిన రాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంత రావు, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు ముగ్గురు కొత్త ఎంపిఓలు కేటాయింపు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): శుక్రవారం గ్రూపు 2 ద్వారా నియమితులై ములుగు జిల్లాకు కేటాయించ బడిన ముగ్గురు ఎంపిఓ లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు కలెక్టర్ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలను అందించారు. విధుల్లో చేరిన ముగ్గురు ఎంపిఓ లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ క్రింద పేర్కొన్న మండలాలకు కొత్త ఎం పి ఓ లుగా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి ఉదయం 10.00 గంటలకు వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణం లోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించాలి**

**ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలి**



ములుగు జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించాలని, ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి, డిప్యూటీ సెక్రటరీ, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్వేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం బ్లాక్ కార్యక్రమంపై కేంద్ర ప్రబరీ అధికారి నీతిఆయోగ్ వాణిజ్య, పరిశ్రమల శాఖ డిప్యూటీ సెక్రటరీ అన్వేష్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కన్నాయిగూడెం బ్లాక్ అభివృద్ధిని కొలవడానికి ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం నిర్దేశించిన ఐదు ప్రధాన రంగాలలో సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

- ఆరోగ్యం మరియు పోషకాహారం
- గర్భిణీ స్త్రీలకు ప్రథమ త్రైమాసికంలో నమోదు, సంస్థాగత ప్రసవాలు, పిల్లల్లో పోషకాహార లోపం తగ్గింపు మరియు అంగన్‌వాడీ కేంద్రాల్లో సదుపాయాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.
- వ్యవసాయం మరియు అనుబంధ సేవలు
- కిసాన్ క్రెడిట్ కార్డు పంపిణీ, సూక్ష్మ నీటిపారుదల విస్తీర్ణం, సాయిల్ హెల్త్ కార్డుల జారీ మరియు పశువులకు టీకాలు వేసే కార్యక్రమాలపై దృష్టి సారించారు.
- ప్రాథమిక మౌలిక సదుపాయాలు
- ప్రతి ఇంటికి కుళాయి నీటి కనెక్షన్ ఓపెన్ డెఫెకేషన్ ఫ్రీ ప్లస్ గ్రామాల ప్రకటన, భారత్‌నెట్ కనెక్టివిటీ మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలించారు.
- సామాజిక అభివృద్ధి
- స్వయం సహాయక బృందాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు, కొత్త SHGల ఏర్పాటు మరియు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల అమలును సమీక్షించారు.
- ఈ సందర్భంగా అన్వేష్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర పథకాల కలయిక, కేంద్ర ప్రభారీ అధికారులు, జిల్లా కలెక్టర్ల సహకారం, మరియు బ్లాక్‌ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ అనే మూడు ప్రధాన సూత్రాలపైనే ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతం ఆధారపడి ఉందని పునరుద్ఘాటించారు. "కన్నాయిగూడెం బ్లాక్‌లో పథకాల అమలులో అధికారుల అంకితభావం అభినందనీయం. అయినప్పటికీ, కీలక సూచికలలో మరింత వేగంగా అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించి, లక్షిత జోక్యాల ద్వారా ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని ఆదేశించారు.
- ఈ సమీక్ష కన్నాయిగూడెం బ్లాక్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిచ్చి, స్థానిక పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, నీతి అయోగ్ బ్లాకు కోఆర్డినేటర్ రవీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్‌లను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యవసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ లను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని అన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఎవరైనా నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ ఈ ఓ కె.ఎల్. ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): శుక్రవారం గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి, చంద్రయ్య పల్లి, అనంతరం, కొమ్మల, విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న 33 లక్షల 59వేల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నాలుగో బెటాలియన్లో ఘనంగా వందేమాతరం గేయం 150ఏళ్ల వేడుకలు

మామునూరు, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): భారత జాతీయ గేయం అయిన వందేమాతరంను రచించి 2025 నవంబర్ 7నాటికి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో నవంబర్ 7వ తేదీన ఉదయం 10 గంటలకు సమిష్టిగా అందరూ వందేమాతరం గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పి.కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ 1875 నవంబర్ 7న వందేమాతరం గేయాన్ని రచించడం జరిగింది. 1882లో ఆయన రాసిన బెంగాలీ నవల ఆనందమఠం'లో మొదటిసారిగా ప్రచురించబడింది వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో నినాదంగా పనిచేసింది. స్వాతంత్ర పోరాటంలో ఈ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి,సామాన్యులను సమరయోధులుగా మార్చింది. బెంగాల్ సాయుధ పోరాట దళం నుంచి 1908 ఆగస్టు 11న కుదిరాం బోస్ అనే




యోధుడు కి ఉరిశిక్ష ఖరారు అయినప్పుడు న్యాయ మూర్తి చివరి మాట అడగ్గా, అతను చిరునవ్వుతో వందేమాతరం అంటూ ఉరికొయ్య వైపు నడిచారు. ఆ వీరుడి భౌతిక కాయాన్ని తీసుకెళ్తున్నప్పుడు కలకత్తా వీధులు ప్రజల వందేమాతరం నినాదాలతో హోరెత్తాయి. 1906లో వందేమాతర గేయాన్ని రవీంద్ర నాథ్ ఠాగూర్ గళం లో పాతేఫోన్స్ కంపెనీ గ్రామఫోన్ రికార్డుగా విడుదల చేయగా, ఆ మరుసటి ఏడాదే బ్రిటిష్ పోలీసులు ఆ కాపీలు అన్నింటిని ధ్వంసం చేశారు. ఈ రికార్డు కు సంబంధించిన అసలు ప్రతి చాలా కాలం పాటు పారిస్ లోనే ఉండిపోగా, 1966 లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చొరవతో అది మళ్ళీ భారత దేశానికి చేరింది. 1947 ఆగస్టు 15న పార్లమెంటులో ప్రముఖ సంగీత కారుడు ఓం ప్రకాష్ ఏ వాద్య సంగీతము లేకుండా వందేమాతరం గేయాన్ని ఆలపించారు.



బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్ లో, వందేమాతరం ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాలలో రెండో స్థానం దక్కించుకుంది. మొదటి స్థానం లో ఐర్లాండ్ స్వాతంత్ర గీతం నిలిచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ పి. శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, కార్తీక్, వెంకటేశ్వర్లు, కృష్ణ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందే మాతరం సామూహిక గీతాలాపన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): దేశభక్తిని మరింతగా పెంపొందించే కార్యక్రమంగా వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు.





ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొందని ఆయన వెల్లడించారు. జాతీయ భావన, ఐక్యత, సామూహిక భావం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక - 2026

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): జాతీయ యువజనోత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్థాయి యువకళాకారుల ఎంపిక నవంబర్ 12న ప్రభుత్వ ఉన్నత పాటశాల, రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర, మహబూబాబాద్ నందు ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించబడునని. ఈ పోటీలో పాల్గొనదలచిన అభ్యర్థుల వయసు 15 నుండి 29 సంవత్సరాల లోపు ఉండవలెనని. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు 10 జనవరి నుండి 12 జనవరి 2026 వరకు న్యూఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. యువజనోత్సవాలలో నిర్వహించే అంశాల యొక్క నియమ నిబంధనలు జానపద నృత్యం గ్రూప్ బృందంలో సభ్యుల సంఖ్య 10 కి మించరాదు.

- ప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 15 నిమిషాలు. భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలి.
- సినిమా పాటలు అనుమతించబడవు. వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలి.
- లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. జానపద పాటల గ్రూప్ బృందంలో సభ్యుల సంఖ్య 10 కి మించరాదు.
- ప్రదర్శనకు గరిష్ట కాలపరిమితి 07 నిమిషాలు. భారత సంప్రదాయానికి అనుగుణంగా వుండాలి. సినిమా పాటలు అనుమతించబడవు.
- వాయిద్య పరికరాలు అభ్యర్థులే తెచ్చుకోవాలి. లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.



**3 . కథా రచన (హిందీ / ఇంగ్లీష్ / తెలుగు )**

ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలి.

వ్యాస రచన 1000 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలి. ఏ కులాన్నిగాని, ఏ మతాన్ని గాని, జాతిని గాని, వర్గాన్ని గాని కించపరిచే విధంగా ఉండకూడదు. రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదు.

4. పెయింటింగ్ (Theme : Nasha Mukth Yuva or Youth for Healthy Life Style)

ఒకొక్కరు ఒక పెయింటింగ్ మాత్రమే సమర్పించాలి.

ఎంట్రీ ఒరిజినల్ అయి ఉండాలి.

- పెయింటింగ్ A3 సైజు (11.7 16.5) మరియు 90 నిమిషాలలో పూర్తి చేయాలి. పెయింటింగ్ ఏదైనా నిర్దిష్ట సంస్థకు లేదా ఏదైనా బ్రాండ్ పేరు ప్రాతినిధ్యం వహించకూడదు.
- పెయింటింగ్ కు సంబందించిన శీర్షిక 20 – 30 పదాలు మించకూడదు.

**5. ఉపన్యాసం వకృత్వం (హిందీ / ఇంగ్లీష్ )**

- టాపిక్: ఎమర్జెన్సీ పీరియడ్ అండ్ విఓలేషన్ అఫ్ కన్స్టిట్యూషన్ ఇన్ ఇండియా అండ్
- సేఫ్గ్వార్డింగ్ డెమోక్రసీ అండ్ డెమోక్రటిక్ వాల్యూస్ ఎంపిక చేయబడిన అంశం పై హిందీ / ఇంగ్లిష్ లో 7 నిమిషాలు మించకుండా అనర్గళంగా మాట్లాడాలి.

**6. కవిత్వం ( హిందీ / ఇంగ్లీష్ / తెలుగు )**

- ఒక్కొక్కరు ఒక రచనను మాత్రమే సమర్పించాలి. వ్యాస రచన 500 పదాల సముదాయంతో 60 నిమిషాలలో పూర్తి చేయాలి.
- ఏ కులాన్ని, ఏ మతాన్ని గాని, జాతినిగాని, వర్గాన్నిగాని కించపరిచేవిధంగా ఉండకూడదు. రచనలో అభ్యంతరకరంగా గాని, అస్పష్టం గాని లేదా అనుచిత వాక్యాలు ఉండకూడదు.

**7. ఇన్నోవాషన్ ట్రాక్: (ఎక్సిబిషన్ అఫ్ సైన్స్ మేళా)**

- లాజికల్ థింకింగ్, ప్రాబ్లెమ్ సొలవింగ్ అండ్ ఇన్నోవాషన్ ఎస్సెంటిల్ ఫర్ అడ్రస్సింగ్ మోడరన్ – డే ఛాలెంజస్ సచ్ ఆస్ ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్ హెల్త్ క్రిసెస్
- జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో పాల్గొనేవారు వారి వివరములను జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము S16, IDOC, మహబూబాబాద్ లో స్వయంగా గాని లేదా ఇమెయిల్ ఐడి dysomhbd@gmail.comకు లేదా వాట్సప్ నెంబర్ లో 9440630681 గాని పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరారు.

# కొండలింగేశ్వర స్వామి ఆలయం పునర్ ప్రతిష్ట మహోత్సవంలో బడే నాగజ్యోతి



మంగపేట, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): మంగపేట మండలం రాజుపేటలో శ్రీ త్రిపురాంభీకా సమేత కొండలింగేశ్వర స్వామి ఆలయ పునప్రతిష్ట మహోత్సవ కార్యక్రమనీకి హాజరై ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ జిల్లా నాయకులు, వత్సవాయి శ్రీధర్ వర్మ, యడ్లపెల్లి నరసింహారావు జగదీష్ ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,మండల సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్,మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, యూత్ నాయకులు , అనిల్, నాగ, కర్రీ శ్రీను, ముప్పారాపు సందీప్,కేక్కం జగదీష్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్ధు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా మునిగేలా నరేష్, తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే**



సంగెం, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం మొండ్రాయి, నర్సానగర్ గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన ఇండ్ల మల్లయ్య, పరికి గట్టమ్మ,ఓదెల కుమారస్వామి కుటుంబాలను వారు పరామర్శించారు.

**రాజాలు విగ్రహాన్ని ఆవిష్కరించిన చల్లా**

గత సంవత్సరం మృతిచెందిన గొల్లపల్లి వాస్తవ్యులు ఎల్లబోయిన రాజాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులు ఏర్పాటుచేసిన ఆయన విగ్రహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**మారపెల్లి క్రాంతి కుమార్ (బిఎస్ఎస్) డిమాండ్**



శాయంపేట, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలం ను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలంను నియోజకవర్గంగా 1978 లో ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపుగా 30 సంవత్సరాలుగా వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యేలుగా కొనసాగారని తెలిపారు. శాయంపేట మండలం నియోజక వర్గంగా ఉన్న సమయంలో సుమారుగా 120 గ్రామాలతో వివిధ మండలాల నియోజకవర్గాల గ్రామాలను కలుపుకొని ఉండేదని అన్నారు. శాయంపేట మండల%శీ% చరిత్ర కలిగిన ప్రాంతం అని చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. శాయంపేట మండలం నియోజకవర్గంగా ఉన్నప్పుడు అభివృద్ధికి దగ్గరవుతున్న క్రమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిలిమిటేషన్ లో భాగంగా శాయంపేట మండలాన్ని నియోజకవర్గంను తొలగించి, భూపాలపల్లి మండలంను కొత్త నియోజకవర్గంగా చేసి శాయంపేట మండలాన్ని అందులో కలిపారని వాపోయారు. అప్పటి రాజకీయ నాయకుల కుట్రలో భాగంగా ఈ సమస్య వచ్చిందని తెలిపారు. నియోజకవర్గం శాయంపేట నుండి దూరం అవ్వడం మూలంగా అభివృద్ధికి లేక దయనీయ పరిస్థితిలో ఉందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేసే ఆలోచనలో ఉన్నందున తప్పకుండా శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల శాయంపేట మండలంలోని వివిధ రకాల పార్టీల నాయకులను ప్రజాసంఘాలను విద్యార్థి సంఘాలను సబ్బండ వర్గాలను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ (డాన్) వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం సారయ్య ముదిరాజ్ చిత్రపటానికి ఘన నివాళులు

**బాధిత కుటుంబాలకు మెపా అండగా ఉంటుంది**

**పులి దేవేందర్ ముదిరాజ్ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు**

**అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మెపా జిల్లా అధ్యక్షుడు**



ములుగు, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ తండ్రి అయిన పొన్నం సారయ్య ముదిరాజ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సందర్భంగా ఈరోజు వారి స్వగ్రామం అయిన రాజపల్లె లోని వారి నివాసానికి వెళ్లి పొన్నం సారయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, వారి కుమారులు పొన్నం రాజు, కృష్ణ ముదిరాజ్ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చడం జరిగింది. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కష్టం వచ్చిన కుటుంబాలకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) ఎల్లప్పుడూలి అండగా ఉంటుందని, రాజు, కృష్ణ కుటుంబానికి భరోసానిచ్చారు. అలాగే మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ మాట్లాడుతూ పొన్నం సారయ్య ముదిరాజ్ మృతి చాలా బాధాకరం, సారయ్య ఎక్కడ ఉన్న అతని ఆత్మ శాంతిచాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటూ, ఆపదలో ఉన్న ముదిరాజ్ కుటుంబాలకు మెపా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, చొప్పరి రాజేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ పార్టీలో చేరికలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎలక్ట్రీషన్ యూనియన్ నుండి జిల్లా అధ్యక్షుడిగా కంకల అశోక్ ని టీఆర్పీ పార్టీలో నియమించిన రవి పటేల్. జిల్లా వర్తక వ్యాపార జిల్లా అధ్యక్షుడిగా టీఆర్పీ పార్టీ నుండి అనుమాల శ్రీనివాస్ ని నియమించిన రవి పటేల్, అనంతరం పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జీవితాలు ఇంతవరకు ఏ మార్పు చెందలేదు స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా రాజ్యాంగం అమలై సంక్షేమ పథకాలు కూడా సామాన్య ప్రజలకు ఇంతవరకు అందడం లేదు కనుక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది సబ్బండ వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కానీ ఈ రాష్ట్రం బలిసిన వాళ్ల చేతుల్లోనే బందీ అయింది ఆ సంకెళ్లను విడిపించడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి 2028లో టిఆర్పి పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కార్యకర్త నుండి కష్టపడి పనిచేసి మన జెండా ఎజెండా గడపగడపకు తీసుకెళ్లడంలో మా వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన అశోక్ శ్రీనివాస్ అన్నారు. రవి పటేల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎక్కడ కష్టమొచ్చినా కూడా టిఆర్పి పార్టీ ముందుంటుంది ప్రజా సమస్యల పైన పోరాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ మన పార్టీ జెండా ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ రాబోవు 2028 మనం రాజ్యాధికారం సాధించుకొని తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడాలని రవి పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా నాయకులు జినకల శ్రీను ఇనుగాల ప్రణీత్ రోడ్డ శ్రీనివాస్ శ్రీకాంత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# చేవెళ్ల బస్సు ప్రమాదానికి రోడ్డు దుస్థితే కారణం

**నేషనల్ హైవే దుస్థితిపై కల్వకుంట్ల కవిత ఆందోళన**

**మీర్జాగూడ ప్రమాద బాధితులను పరామర్శించిన కవిత**

**మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : కవిత డిమాండ్**



హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత మాట్లాడుతూ ఈ ప్రమాదం మనసు కలిచివేసింది. రోడ్డు పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. రోడ్డు సరిగా లేని కారణంగానే ఈ దుర్ఘటన జరిగింది అన్నారు. నేషనల్ హైవే 163 రహదారి చాలా ఇరుకుగా ఉంది. ఈ రహదారి విస్తరణ చాలా కాలం క్రితమే జరగాల్సింది. కానీ పర్యావరణ అంశాలపై కేసులు రావడంతో పనులు ఆగిపోయాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వంలో నేవీ రాడార్ స్టేషన్‌కు అనుమతి ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతిచ్చింది. దీంతో భారీ వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించడం ప్రారంభించాయి. రోడ్డు ఒక వైపుకి కుంగిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది అని కవిత తెలిపారు. అలాగే డ్రైవర్ తప్పిదం కాదు హైవే దుస్థితే ఈ ప్రమాదానికి కారణం. సరైన రోడ్డు లేకపోవడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలి. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో రాబోతుంది నిశ్శబ్ద విప్లవం

**బ్లాక్ మెయిలర్ రేవంత్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ధ్వజం**

**వికాసం కావాలా? విధ్వంసం కావాలా?' ప్రజలు ఆలోచించాలి**



హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో నిశ్శబ్ద విపల్లవం రాబోతుందన్నారు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు. జూబ్లీహిల్స్ ఎన్నికల అనేది నాలుగు లక్షల మంది భవిష్యత్తు కాదని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల భవిష్యత్ అని స్పష్టం చేశారు. శుక్రవారం మీట్ ద ప్రెస్‌లో హరీష్ రావు మాట్లాడారు. ఈ అరాచక ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలి. ఈ తీర్పు రాష్ట్ర ప్రజలకు మేలు చేకూర్చాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. రేవంత్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. రాష్ట్రంలో నలుగురు రేవంత్ బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారు. రెండేళ్ల రేవంత్ పాలన అరాచకాలకు జూబ్లీహిల్స్ ప్రజలు చరమగీతం పాడనున్నారు. కేసిఆర్ పాలనలో వికాసం, రేవంత్ పాలనలో విధ్వంసం. ప్రజలు వికాసం కావాలా, వికాసం కావాలా ఆలోచించాలి. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్. సమాచార హక్కు చట్టం ఉపయోగించి రియల్ ఎస్టేట్, వ్యాపారవేత్తలను బ్లాక్ మెయిల్ చేశాడు. ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు అంటే, కాలేజీల మీద విజిలెన్స్ దాడులు, పోలీసులతో దాడులు చేయిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 9,500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించింది. రెండేళ్లలో రేవంత్ రెండు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కాలేజీలను బంద పెట్టారు. ఆ పిల్లలు జూబ్లీహిల్స్ లో కూడా ఉన్నారు. ఆరోగ్య శ్రీ వైస్సార్ తెచ్చిన పథకం అని గొప్పలు చెప్పడం కాదు ఆ పథకం అమలు చేయడం లేదు. ఆసుపత్రులను బెదిరిస్తున్నారు. రూ. 1900 కోట్ల ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వలేదు. బకాయిలు అడిగితే అధికారులు, విజిలెన్స్ దాడులు, పోలీసు దాడులు. రాష్ట్రంలో 11 పెద్ద ప్రాజెక్టులు, 13 వేల కోట్ల విలువైనవి చెరువుల్లో కడుతున్నారు, ఆపాలి అని భట్టి గారు అన్నారు. భట్టి ప్రెస్ మీట్ సీఎం సెటిల్మెంట్. ఉద్యోగ సంఘాలపై ఏసీబీ దాడులు. దేశంలో అత్యధిక డీఏలు పెండింగ్ లో ఉన్న రాష్ట్రం మన తెలంగాణ. చివరకు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలను కూడా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. చేసింది చెప్పుకునేది లేక జూబ్లీహిల్స్ నాయకులు, ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. చివరకు ప్రజలను బెదిరిస్తున్నారు. పథకాలు ఆగిపోతాయి అని. ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకున్నది. ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు తావు లేదు. ఓటమి భయంతో ఫ్రస్టేషన్‌లోకి పోయిండు. బ్లాక్ మెయిలర్ రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి' అని ధ్వజమెత్తారు హరీష్‌రావు.

# పీడీఎస్యు 23వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ

**ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే**




హనుమకొండ కేయు, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం గోడ పత్రికలను ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం గేట్ నెంబర్ 1 ముందు పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వానం సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజులు మాట్లాడుతూ 1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు 50 సంవత్సరాలుగా దేశంలో శాస్త్రీయమైన,సమానమైన విద్య విధానం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర పి.డి.ఎస్.యూ కు ఉంది అన్నారు. నేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పేచరిల్లిపోతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తమకు అనుకూలమైనటువంటి పాఠ్యాంశాలను చేర్చి సైన్స్ ను తొలగిస్తున్నారు. సమానమైన, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారు. దీనివలన పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు నేడు ఉన్నత విద్యకు దూరమవుతునారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ప్రగతిశీల ఉద్యమంలో భాగస్వాములై విద్య పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన తెలిపారు. డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులకు, మేధావులకు, ప్రజాస్వామికవాదుల పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్,పి.డి.ఎస్.యు పూర్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజేందర్,సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎం.డి. ఫ్రాహాన్, రమణ, సన్నీ యూనివర్సిటీ నాయకులు రాజేష్, రాంబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ టెండర్లను రద్దు చేసిన ఏపీ

**అక్రమ ప్రాజెక్టును కట్టడికి పీపీఏకు తెలంగాణ ఫిర్యాదు**







హైదరాబాద్, నవంబర్ 07 (తీన్మార్ న్యూస్): ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలవరం -బనకచర్ల లింక్ ప్రాజెక్టు డీపీఆర్ టెండర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. తెలంగాణ ప్రభుత్వ పోరాటంతో ఏపీ సర్కార్ వెనక్కి తగ్గింది. బనకచర్ల డిటెయిల్డ్‌ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం 2025, అక్టోబర్ 8న టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. 2025, అక్టోబర్ 22 ఉదయం 11 గంటల వరకు టెండర్ డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్ డిపాజిట్‌రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ క్రమంలో ఎట్టిపరిస్థితుల్లో బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దంటూ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. చివరకు తెలంగాణ ప్రభుత్వ పోరాటంతో బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ టెండర్ల విషయంలో ఏపీ వెనక్కి తగ్గింది. బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్ తయారీకి టెండర్ల వరకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారంపై ఈఎన్సీ జనరల్‌పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ)తో పాటు సెంట్రల్‌వాటర్‌కమిషన్(సీడబ్ల్యూసీ)కు ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని డిమాండ్‌చేశారు. ఏపీ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు చేపడ్తోందని, వరద జలాల కాన్సెప్టే లేనప్పుడు దాని ఆధారంగా ఎలా ప్రాజెక్టును చేపడతారని ప్రశ్నించారు. వెంటనే టెండర్ల ప్రక్రియను ఆపడంతో పాటు ముందుకు వెళ్లకుండా ఏపీని కట్టడి చేయాలని కోరారు.



# ఏయే అనారోగ్య సమస్యలను తగ్గించుకునేందుకు నెయ్యిని ఇంటి చిట్కాల్లో ఎలా ఉపయోగించాలి..?

భారతీయులు ఎంతో పురాతన కాలంగా నెయ్యిని తమ ఆహారంగా ఉపయోగిస్తున్నారు. నెయ్యిని వంటల్లో వేయడమే కాకుండా నేరుగా కూడా తింటుంటారు. నెయ్యిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదంలో ఏనాడో చెప్పారు. అనేక రకాల ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నెయ్యిలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఎ, బ్యుటీరిక్ యాసిడ్, ఇతర ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి మన శరీరానికి పోషణను అందించి మనల్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఆయుర్వేదంలో నెయ్యిని పలు రకాల చికిత్సల్లోనూ ఉపయోగిస్తారు. అయితే నెయ్యి ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తుందని చాలా మందికి తెలుసు. కానీ అనారోగ్య సమస్యలను తగ్గించుకునేందుకు దీన్ని ఎలా వాడాలి, ఏయే చిట్కాల్లో నెయ్యిని ఎలా ఉపయోగించాలి అని చాలా మందికి తెలియదు. నెయ్యిని పలు రకాలుగా ఉపయోగించడం వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఆయా చిట్కాల్లో నెయ్యిని వాడడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

**మలబద్ధకం తగ్గేందుకు..**

రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఒక కప్పు గోరు వెచ్చని పాలలో ఒక టీస్పూన్ నెయ్యి కలిపి తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. నెయ్యిలో ఉండే బ్యుటీరిక్ యాసిడ్ పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో అజీర్తి తగ్గుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే



పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

జలుబు, దగ్గు, ముక్కు దిబ్బడ వంటి శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారికి కూడా నెయ్యి ఎంతో మేలు చేస్తుంది. ఈ సమస్యలను తగ్గించుకునేందుకు గాను స్వచ్ఛమైన దేశవాళీ ఆవునెయ్యిని తీసుకుని కాస్త వేడి చేయాలి. అనంతరం ఆ నెయ్యిని రెండు చుక్కల చొప్పున రెండు ముక్కు రంధ్రాల్లోనూ వేయాలి. రాత్రి పూట ఇలా చేయాలి. దీని వల్ల ముక్కులో ఉండే కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఆస్తమా, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారికి కూడా మేలు జరుగుతుంది. అయితే ఈ సమస్యలు మరీ అధికంగా ఉంటే ఈ చిట్కాను ఉదయం కూడా పాటించవచ్చు. ఇలా ఎంతో ఉపశమనం పొందవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

పొట్ట దగ్గరి కొవ్వు కరిగి అధిక బరువు తగ్గేందుకు కూడా నెయ్యి పనిచేస్తుంది. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు మన శరీరంలోని కొవ్వు కణాలను యాక్టివేట్ చేస్తాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. నెయ్యిలో ఉండే ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు కొవ్వును కరిగించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకు గాను రోజూ ఉదయాన్నే పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తీసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే షుగర్ ఉన్నవారికి కూడా నెయ్యి మేలు చేస్తుంది. సాధారణంగా షుగర్ ఉన్నవారు అన్నంకు బదులుగా గోధుమ రొట్టెలను లేదా చిరుధాన్యాలను తింటుంటారు. అయితే వాటికి తోడు నెయ్యిని వాడాలి. దీని వల్ల ఆయా ఆహారాలకు చెందిన గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తగ్గుతుంది. దీంతో ఆయా ఆహారాలు మన శరీరంలో వెంటనే గ్లూకోజ్‌గా మారవు. కాస్త సమయం పడుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ విధంగా నెయ్యిని ఉపయోగించి లాభం పొందవచ్చు.

**చర్మ సౌందర్యానికి..**

చర్మ సంరక్షణకు కూడా నెయ్యి ఎంతగానో పనిచేస్తుంది. నెయ్యిలో ఉండే ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మం కాంతివంతంగా, మృదువుగా మారి మెరిసేలా చేస్తాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలను తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను ఫేస్ ప్యాక్‌ను తయారు చేసి వాడాల్సి ఉంటుంది. నెయ్యిలో కాస్త శనగపిండి, పసుపు, తగినన్ని నీళ్లు పోసి కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చి ఈ మిశ్రమాన్ని ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. తరచూ ఇలా చేస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మారి అందంగా కనిపిస్తారు. అలాగే శిరోజాలకు కూడా నెయ్యి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు రాసి 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే అన్ని రకాల శిరోజాల సమస్యలను తగ్గించుకోవచ్చు. ఈ విధంగా నెయ్యితో ఆయా చిట్కాలను పాటించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చు.

# రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉందా..?

## అయితే రోజూ వీటిని తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!

గాయాలు అయినప్పుడు ఎవరికైనా సరే సహజంగానే కాసేపట్లో రక్తం గడ్డకడుతుంది. ఇది శరీరం నిర్వర్తించే సహజసిద్ధమైన ప్రక్రియ. దీని వల్ల తీవ్ర రక్త స్రావం అవకుండా ప్రాణాంతకం అవకుండా శరీరం తనను తాను రక్షించుకుంటుంది. అయితే కొందరికి రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్య అని చెప్పవచ్చు. రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టడాన్ని డీప్ వీన్ త్రాంబోసిస్ అంటారు. ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. హిమోగ్లోబిన్ స్థాయిలు అధికంగా ఉండడం, రక్తం లేదా ఎర్ర రక్త కణాలు మోతాదుకు మించి ఉత్పత్తి అవడం, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను అతిగా తినడం, శరీరం లోపల రక్త నాళాలకు గాయాలు అవడం వంటి కారణాల వల్ల రక్త నాళాల్లో రక్తం గడ్డ కడుతుంది. అయితే ఈ సమస్యకు వైద్యులు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వైద్యులు ఇస్తారు. అయితే ఆ మందులతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఫలితంగా గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.



**పసుపు..**

రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు ఆహారాలను ఆచి తూచి తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి, కొన్నింటిని తీసుకోవాల్సి ఉంటుంది. బ్లడ్ క్లాట్‌లను తగ్గించేందుకు పసుపు బాగా పనిచేస్తుంది. పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది. పసుపు వల్ల రక్త నాళాల వాపులను సైతం తగ్గించుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పసుపులో యాంటీ త్రాంబోటిక్, యాంటీ కోఆగులంట్ లక్షణాలు ఉంటాయి. కనుక శరీరం లోపలి భాగంలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడవు. పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగాలి. రాత్రి పూట ఇలా చేస్తుండాలి. దీని వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది.

**వెల్లుల్లి, ఎండు మిర్చి..**


రక్త నాళాల వాపులను తగ్గించడంతోపాటు రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్‌ను కరిగించేందుకు గాను వెల్లుల్లి కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇందులో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు బ్లడ్ క్లాట్స్‌ను కరిగిస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుండాలి. దీని వల్ల బ్లడ్ క్లాట్స్ కరిగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. వెల్లుల్లిలో ఉండే ఔషధ గుణాలు రక్త నాళాలను వెడల్పుగా చేసి ప్రశాంతంగా మారేలా చేస్తాయి. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. అదేవిధంగా పండు మిర్చి లేదా ఎండు మిర్చిని కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలోనూ రక్తాన్ని పలుచగా చేసే గుణాలు ఉంటాయి. వీటిల్లో సాలిసిలేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం గడ్డ కట్టకుండా చూస్తాయి. వీటిల్లో ఉండే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం రక్త నాళాల్లోని క్లాట్స్‌ను కరిగించి రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**అర్జున చెట్టు బెరడు..**

రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టే సమస్య ఉన్నవారు అర్జున చెట్టు బెరడును ఉపయోగిస్తుంటే మేలు జరుగుతుంది. ఈ బెరడును కొద్దిగా తీసుకుని ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను తాగాల్సి ఉంటుంది. ఇలా రోజూ చేస్తుండాలి. దీని వల్ల గుండె కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వాపులు తగ్గిపోతాయి. రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరుగుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అర్జున చెట్టు బెరడు మనకు మార్కెట్‌లో పొడి రూపంలోనూ లభిస్తుంది. దాన్ని కూడా ఉపయోగించవచ్చు. అలాగే రోజూ గుప్పెడు అవిసె గింజలను కాస్త పెనంపై వేయించి తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకోవడం వల్ల రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# సైనస్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన అద్భుతమైన చిట్కాలు.. ఎంతో రిలీఫ్ లభిస్తుంది..

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు. సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు. యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు. సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్‌ను ఎదుర్కొంటారు. ఈ క్రమంలో నాసికా మార్గాలు, శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. గొంతులో, తలలో నొప్పి, ముఖం నొప్పి, ముక్కు, చెవులు, దంతాల్లో నొప్పిగా ఉండడం, జ్వరం, ముఖం వాపులకు గురవడం, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.



**పుదీనా ఆకుల నీళ్లు..**

సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి. వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినకూడదు. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు, యాపిల్స్, టమాటా, బ్రోకలీ, పాలు, నారింజ, అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల సైనస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. తలనొప్పి, సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.

**జలనేతి..**

సైనస్ ఉన్నవారు వేడి వేడి సూప్‌లను తరచూ తాగుతుండాలి. నాన్ వెజ్ తినేవారు అయితే చికెన్ సూప్ తాగాలి. వెజిటేరియన్లు వెజిటబుల్ సూప్‌ను తాగాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస సరిగ్గా పీల్చుకుంటారు. ఇక సైనస్ ఉన్నవారు జలనేతి అనే ప్రక్రియను అనుసరించాలి. దీని వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జలనేతి అనేది ఒక యోగా ప్రక్రియ. ఇందులో భాగంగా అర లీటరు నీటికి ఒక టీస్పూను సైంధవ లవణం గానీ అయోడిన్ లేని సముద్రపు ఉప్పును గానీ బాగా కలిపి బాగా మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత జలనేతి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం (జల నేతి పోట్) ను ఉపయోగించి ముక్కులోని ఒక రంధ్రం ద్వారా నీటిని పంపితే ముక్కు మరొక రంధ్రం ద్వారా ఆనీరు బయటకు వచ్చేస్తుంది. దీంతో ముక్కులో ఉండే మలినాలన్నీ బయటకు వస్తాయి. శ్వాస ఇబ్బందులు తొలగిపోతాయి. సైనస్ నుంచి ఉపశమనం పొందుతారు. ముక్కు రెండు రంధ్రాలనూ ఇదే ప్రక్రియలో శుభ్రపరుచుకోవాలి. సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగినపుడు, ముక్కు దిబ్బడ లేదా ఆస్తమాతో బాధ పడుతున్నప్పుడు, సైనసైటిస్ ఉన్నప్పుడు ఉపశమనం కోసం ఈ యోగా ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియను సాధన చేయడానికి ముందు గురువు వద్ద సలహాలు, సూచనలను తీసుకోవాలి.

**యాపిల్ సైడర్ వెనిగర్..**

ఇక సైనస్ సమస్యను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సైనస్ నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుండాలి. దీని వల్ల సైనస్ నుంచి బయట పడవచ్చు. అల్లంతో తయారు చేసిన కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా ఒక టీస్పూన్ అల్లం రసం, ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తీసుకోవాలి. ఇది సైనస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే కారం, మసాలాలు ఉన్న ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 2 సార్లు ఇలాంటి ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కఫం అంతా కరిగిపోతుంది. సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

# శుభ్‌మన్ గిల్‌పై వేటు పడేనా?

**ఆస్ట్రేలియాతో ఆఖరి పోరుకు భారత్ సిద్ధం**

**బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో నాలుగో టీ20**

**సంజూను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్**

**ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం**




ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్ధమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు. రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది.



ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడు.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి.



# ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం!

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం ఎదురైంది. ప్రపంచకప్ విన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి ఘన స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఎమ్మెస్కే ప్రసాద్‌ను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంది. ఈ వ్యవహారంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెస్కే ప్రసాద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్‌గా తనకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ప్రతినిధులపై కూడా బీసీసీఐకి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా ఎమ్మెస్కే ప్రసాద్ అద్భుత పనితీరు కనబర్చాడు. 2009 నుంచి 2014 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎమ్మెస్కే ప్రసాద్.. క్రికెటర్లకు అనేక మౌలిక వసతులు కల్పించాడు. ఏసీ క్రికెట్ అకాడమీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏసీఏ మైదానాల అభివృద్ధికి కృషి చేశారు. ఈ పని తీరుకు రివార్డ్‌గానే అతనికి చీఫ్ సెలెక్టర్ పదవి దక్కింది. అలాంటి ఆటగాడిని సెక్యూరిటీ అడ్డుకోవడంపై క్రికెట్ అభిమానులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన ఎమ్మెస్కే ప్రసాద్.. 1999-2000 మధ్య భారత్ తరఫున ఆరు టెస్టు మ్యాచ్‌లు మరియు 17 వన్డేలు ఆడాడు. 2016 నుంచి 2019 వరకు భారత చీఫ్ సెలెక్టర్‌గా పని చేశారు.

## ప్రతీకా రావల్‌కు దక్కనున్న గౌరవం



మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత ఓపెనర్ ప్రతీకా రావల్ అద్భుతంగా రాణించింది. అయితే సెమీఫైనల్‌కు ముందు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన ప్రతీక జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రతీకకు వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ ఇవ్వలేదు. . ఫైనల్ మ్యాచ్ దాకా జట్టులో ఉన్నవాళ్లకే మెడల్ అందిస్తారు. ఈ కారణంగానే ప్రతీకకు మెడల్ అందలేదు. దీంతో నెటిజన్లు అసంతృప్తి చెందారు. టోర్నీ ఆసాంతం ఆడిన ప్లేయర్‌కు మెడల్ ఇస్తే బాగుండేది అన్న వాదనలు వినిపించాయి. అయితే తనకు కూడా ఐసీసీ వరల్డ్‌కప్ విన్నర్ మెడల్ రానున్నట్లు ప్రతీక తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో తనకు మెడల్ లభించనున్నట్లు చెప్పింది. అలాగే ఇటీవల ప్రధాని మోదీతో మీటింగ్‌లో తాను మెడల్ ధరించి కనిపించింది. దీంతో ఆమెకు మెడల్ వచ్చేసిందేమో అని అంతా అనుకున్నారు. కొంతమంది మాత్రం అది టీమ్‌మేట్ అమన్‌జోత్ కౌర్ మెడల్ అని పోస్టులు షేర్ చేశారు. కానీ, ఈ మెడల్ సపోర్టింగ్ స్టాఫ్ మెంబర్‌ది అని ప్రతీక తాజా ఇంటర్వ్యూలో పేర్కొంది. 'ఈ విషయంలో ఛైర్మన్ జై షా చొరవ తీసుకున్నారు. నాకు మెడల్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మా మేనేజర్‌కు మెసేజ్ పంపారు. అలా ఎట్టకేలకు నేను నా మెడల్‌ను పొందబోతున్నాను. ప్రస్తుతం సపోర్టింగ్ స్టాఫ్ మెడల్ ఇచ్చారు. ఈ మెడల్‌ను తొలిసారి చూడగానే ఎమోషనల్ అయిపోయా, కళ్లలో నీళ్లు తిరిగాయి. నా మెడల్ రావడానికి కొంచెం టైమ్ పట్టొచ్చు. త్వరలోనే నేను దాన్ని అందుకుంటాను' అని ప్రతీకా రావల్ వెల్లడించింది.కాగా, ఈ టోర్నమెంట్‌లో ప్రతీకా రావల్, స్మృతి మంధానతో కలిసి ఓపెనర్‌గా ఆడింది. ఆమె 6 ఇన్నింగ్స్‌లలోనే 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ సహా 308 పరుగులు చేసింది. మొత్తం 37 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టింది. ఆమె అత్యధిక స్కోరు 122. దీంతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచింది. ఇక భారత్‌లో స్మృతి తర్వాత ఎక్కువ పరుగులు బాదింది ప్రతీకనే. అయితే బంగ్లాదేశ్‌తో లీగ్ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆమె జట్టుకు దూరమైంది. అయినా ఫైనల్ మ్యాచ్‌కు ప్రతీక స్టేడియానికి వచ్చింది. డగౌట్ నుంచే టీమ్‌ఇండియా ప్లేయర్లను ప్రొత్సహించింది.రీసెంట్‌గా దిల్లీలో మోదీను కలిసిన టీమ్‌ఇండియా జట్టులో ప్రతీక కూడా ఉంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రధాని దగ్గరకు వీల్ చైర్‌లోనే వెళ్లింది. ఇక స్నాక్స్ టైమ్‌లో ఆమె నడవలేదని గుర్తించిన మోదీ, స్వయంగా ఆమెకు ఫుడ్ అందించారు. ఇది అక్కడున్న వాళ్లందరినీ ఆకట్టుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్

### జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన ఘనత




టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో ఆస్ట్రేలియాపై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. నవంబర్ 6న క్వీన్స్‌లాండ్ వేదికగా ఆసీస్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ వికెట్ పడగొట్టడం ద్వారా బుమ్రా ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో అతడు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ను అధిగమించాడు.ఆసీస్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌ల్లో అజ్మల్ 11 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. ఇక బుమ్రా 17 ఇన్నింగ్స్‌ల్లో 20 వికెట్లు సాదించాడు. ఈ జాబితాలో వీరిద్దరి తరువాతి స్థానాల్లో పాక్ ఆటగాడు మహ్మద్ అమీర్, న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ఉన్నారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28), శివమ్ దూబె (22), అక్షర్ పటేల్ (21 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్‌లు చెరో మూడు వికెట్లు తీశారు. జేవియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్ తలా ఓ వికెట్ సాధించారు.అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30), మాథ్యూ షార్ట్ (25)లు పర్వాలేనిపించగా.. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. టీమ్‌ఇండియా బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు, అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలు తలా ఓ వికెట్ పడగొట్టారు.

**టీ20ల్లో ఆసీస్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు వీరే..**


1. జస్‌ప్రీత్ బుమ్రా (భారత్)- 20 వికెట్లు (17 ఇన్నింగ్స్‌ల్లో)
2. సయీద్ అజ్మల్ (పాకిస్తాన్) - 19 వికెట్లు (11 ఇన్నింగ్స్‌ల్లో)
3. మహ్మద్ అమీర్ (పాకిస్తాన్) - 17 వికెట్లు (10 ఇన్నింగ్స్‌ల్లో)
4. మిచెల్ సాంట్నర్ (న్యూజిలాండ్) - 17 వికెట్లు (12 ఇన్నింగ్స్‌ల్లో )



## చరిత్ర సృష్టించిన ఆర్చర్ శీతల్ దేవీ

ఒలింపిక్ మెడల్ విన్నర్, భారత స్టార్ పారా ఆర్చర్ శీతల్ దేవి కెరీర్‌లో మరో మైలురాయిని సాధించింది. ఇటీవల జాతీయ ట్రయల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, జెడ్డాలో జరగనున్న ఆసియా కప్ స్టేజ్- 3 పోటీలకు శీతల్ ఎంపికైంది. అయితే ఈ పోటీలో ఆమె, శారీరకంగా ఫిట్? గా ఉన్న అథ్లెట్లను ఎదుర్కోనుండడం విశేషం. సౌదీ అరేబియా జెడ్డా వేదికగా వచ్చే నెలలో వివిధ ఈవెంట్లలో స్టేజ్- 3 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శీతల్ దేవి, శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైంది. ఈ జట్టులో పారా అథ్లెట్ అయిన శీతల్ చోటు దక్కించుకోవడం చరిత్రాత్మకం. శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైన మొదటి భారతీయ పారా ఆర్చర్‌గా కూడా ఆమె ఘనత సాధించింది. ఈ మేరకు శీతల్ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేసింది. "నేను విలు విద్య ప్రారంభించినప్పుడు, నాకు ఒక కల వచ్చింది. ఏదో ఒక రోజు నేను ఉత్తమ ఆర్చర్లతో పోటీ పడాలనుకున్నాను. నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. కానీ, నేను నా కలను ఎప్పుడూ వదులుకోలేదు. ప్రతి ఓటమి నుంచి నేను పాఠాలు నేర్చుకున్నాను. ఫలితంగా ఈ రోజు నా కల నిజమైంది" అని శీతల్ దేవీ పోస్టులో రాసుకొచ్చింది. హరియాణాలోని సోనిపట్‌లో రీసెంట్?గా జరిగిన జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో 18ఏళ్ల శీతల్ పోటీ పడింది. దాదాపు 60 మందికి పైగా ఉత్తమ ఆర్చర్లతో పోటీపడిన ఆమె మూడో స్థానం దక్కించుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె మొత్తం 703 పాయింట్లు (352 ం 351) సాధించింది. 15.75 అదనపు పాయింట్లతో తేజల్ మొదటి స్థానం, వైదేహి జాదవ్ 15 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. 11.75 పాయింట్లతో శీతల్ మూడో స్థానంలో దక్కించుకుంది. మహారాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వరి గాధే (11.5) నాలుగో స్థానంలో నిలిచింది.

# బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ వల్లే కెరీర్ నాశనమైంది



**మంజురుల్ ఇస్లాం నన్ను లైంగికంగా వేధించాడు**

**తన కోరిక తీర్చకపోవడంతోనే అవకాశాలు రాలేదు**

**బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ సంచలన ఆరోపణలు**

బంగ్లాదేశ్ మహిళా క్రికెటర్ జహనారా ఆలమ్ సంచలన ఆరోపణలు చేసింది. బంగ్లాదేశ్ మాజీ సెలెక్టర్ మంజురుల్ ఇస్లాం తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఆయన కోరిక తీర్చుకపోవడంతోనే తన కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వేదికగా జహనారా ఆలమ్ చేసిన ఈ వ్యాఖ్యలు బంగ్లాదేశ్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించింది.'బంగ్లాదేశ్ క్రికెటర్‌గా నేను ఒకసారి కాదు.. చాలా సార్లు అసభ్యకరమైన ప్రతిపాదనలు ఎదుర్కొన్నా. మేం జట్టులో ఉన్నప్పుడు చాలా విషయాల గురించి మాట్లాడలేం. నిరసన కూడా తెలియజేసే అవకాశం ఉండదు. బంగ్లాదేశ్ బోర్డ్‌లోని చాలామంది సీనియర్ అధికారుల మద్దతు కోరడానికి ప్రయత్నించాను. మహిళా కమిటీ ఛైర్‌పర్సన్ నాదెల్ చౌదరి, బీసీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిజాముద్దీన్ చౌదరి దృష్టికి కూడా తీసుకెళ్లా. కానీ ఎలాంటి ఫలితం దక్కలేదు. రెండో ప్రతిపాదన 2022 ప్రపంచకప్ సమయంలో మంజు భాయ్ లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని బోర్డు దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే వారు తాత్కలిక పరిష్కారాన్ని చూపేవారు. మా ప్రీ క్యాంప్ సమయంలో మంజురుల్ ఇస్లామ్ అసభ్యకరంగా తాకేవాడు. ఇతర మహిళా క్రికెటర్లతోనూ అతను ఇలాగే వ్యవహరించేవాడు. షేక్ హ్యాండ్ సమయంలోనూ అనుచితంగా ప్రవర్తించేవాడు. నా నెలసరి గురించి కూడా ఇబ్బందికరమైన ప్రశ్నలు వేసేవాడు.'అని జహనారా ఆలమ్ చెప్పుకొచ్చింది. బంగ్లాదేశ్ మహిళా కెప్టెన్.. యువ ప్లేయర్లపై చేయి చేసుకుంటుందని కూడా జహనారా ఆరోపించింది. ఈ ఆరోపణలను మంజురుల్ ఇస్లాంతో పాటు బీసీబీ ఖండించింది. జహనారా ఆలమ్ మానసిక స్థితి బాలేక గతంలో ఆటకు బ్రేక్ ఇచ్చిందని గుర్తు చేసింది. అయితే ఈ లైంగిక ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని పేర్కొంది.



## రాజమౌళి మార్క్ విలన్..
# భయపెడుతున్న 'కుంభ' ఫస్ట్ లుక్!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ ఎస్.ఎస్. రాజమౌళి-సూపర్ స్టార్ మహేశ్ బాబు. వీరిద్దరి కలయికలో రాబోతున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) నుంచి ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన లుక్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే, ఈ చిత్రంలో మహేశ్ బాబుకు దీటైన ప్రతినాయకుడిగా పృథ్వీరాజ్ నటించనున్నట్లు స్పష్టమవుతోంది. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఫస్ట్ లుక్‌తోనే రాజమౌళి చెప్పకనే చెప్పారు. ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించి 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్‌లో సినిమా టైటిల్ లేదా ఇతర వివరాలు వెల్లడిస్తారని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఆ ఈవెంట్‌కు ముందే ఇలా సడన్‌గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి రాజమౌళి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ ఒక్క లుక్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.




# 'పెద్ది' నుంచి 'చికిరి' సాంగ్ వచ్చేసింది..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ అందింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'చికిరి చికిరి' పాట పూర్తి వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. కేవలం లిరికల్ వీడియో కాకుండా నేరుగా పూర్తి వీడియో సాంగ్‌ను విడుదల చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ పాటలో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్స్ సింప్లీ సూపర్బ్ అనే చెప్పాలి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో రామ్ చరణ్ 'పెద్ది' అనే పాత్రలో కనిపించనుండగా, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా విడుదలైన పాటలో, తన ప్రేయసి 'చికిరి'ని ఊహించుకుంటూ 'పెద్ది' కొండ అంచున నిలబడి నృత్యం చేసే సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారు. "ఆ చంద్రుల్లో ముక్క జారిందే దీనక్క... నా ఒళ్లంతా ఆడిందే తైతక్కా" అంటూ సాగే సాహిత్యం మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. సాధారణ ఫ్యాంటు, షర్టు ధరించి మెడలో కర్చీఫ్ కట్టుకుని చరణ్ వేసిన సిగ్నేచర్ స్టెప్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం పాటకు ప్రాణం పోసింది. మోహిత్ చౌహాన్ గాత్రం ఆకట్టుకుంది. "కాటుక అక్కర్లేని కళు ..... అలంకరణ అక్కర్లేని అరుదైన నా చికిరి" వంటి పంక్తులు సాహిత్యం విలువలను చాటిచెబుతున్నాయి. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేం దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.


# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది. వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.



# భూత వేటగాడిగా ఆకట్టుకున్న సుదీర్ బాబు

సుదీర్ బాబు, సొనాక్షి సిన్హా నటించిన 'జటాధర' సినిమాపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ధన పిశాచిని పాత్రలో సొనాక్షి చేసిన నటన ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు అంటున్నారు. భూత వేటగాడిగా సుదీర్ బాబు తీవ్రతతో కూడిన ప్రదర్శనను అందించి ఆకట్టుకున్నారు. కథలో పౌరాణికత, భావోద్వేగం, భయం సమతూకంగా మిళితమైందని, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా వాతావరణాన్ని మరింత బలవంతం చేసిందని స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. సినిమా పూర్తయ్యాక కూడా కథ ఇమేజ్ మైండ్‌లో నిలిచిపోతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. థియేటర్‌లో చూస్తూనే ఈ అనుభూతిను ఎక్స్‌పీరియన్స్ చేయగలరని అంటున్నారు.సుధీర్ బాబు హీరోగా, బాలీవుడ్ బ్యూటీ సొనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ' జటాధర '. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, హిందీ భాషల్లో శుక్రవారం (నవంబర్ 7) ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఘోస్ట్ హంటింగ్, బ్లాక్ మ్యాజిక్, మైథలాజికల్ ఎలిమెంట్స్ అన్నీ కలగలిపి ఈ చిత్రాన్ని తీసినట్లు ప్రమోషన్లలో మేకర్స్ చెబుతూ వచ్చారు. సుధీర్‌బాబు నటన బ్యాలెన్స్‌గా ఉంది. ఆయనకు, సొనాక్షి మధ్య వచ్చే సీన్లు స్క్రీన్‌పై ఎనర్జీతో నిండిపోయాయి. ఈ కథ 'భక్తి - శక్తి' మధ్య జరిగే పోరును లోతుగా చూపించింది. సినిమా చూస్తున్నప్పుడు కనీసం ఒక్క క్షణం కూడా దృష్టి మళ్లించడం కష్టమే. 'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను కట్టిపడేసే అనుభవాన్ని ఇస్తుంది. సొనాక్షి సిన్హా పోషించిన 'ధన పిశాచి' పాత్ర ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రల్లో ఒక అత్యంత ప్రభావవంతమైన పాత్రగా నిలుస్తుంది. రొమాంటిక్ పాత్రల నుండి డార్క్ హారర్ పాత్రకి ఆమె తీసుకున్న ఛేంజ్ స్క్రీన్‌పై అద్భుతంగా కనిపించింది. ధన పిశాచిగా సొనాక్షి, భూత వేటగాడిగా సుధీర్‌బాబు పోటాపోటీగా నటించి గూస్‌బంప్స్ తెప్పించారు. సుధీర్‌బాబు లుక్, యాక్టింగ్ మెప్పించేలా ఉంది. స్క్రీన్‌ప్లే టైట్‌గా ఉంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుల్ని భయపెడుతూ హారర్ వాతావరణాన్ని మరింత వేడెక్కించేలా ఉంది. బ్లాక్ మ్యాజిక్‌పై సందేశాన్ని చూపించినా ఎక్కడా బోర్ కొడుతున్నట్లు అనిపించదు. మొత్తానికి, 'జటాధర' థియేటర్‌లో చూడటానికి పర్ఫెక్ట్ మూవీ. ఈ సినిమా కేవలం హారర్ మాత్రమే కాదు.. మనుషుల మనసుల్లో పాతుకుపోయిన లోభం, ఆశ, ధర్మం, న్యాయం లాంటి భావాలను తాకుతుంది. కథనం సహజంగా ఉంటుంది. సినిమా చూసిన తర్వాత కూడా దాని ప్రభావం మనసుని వెంటాడుతూ ఉంటుంది. పౌరాణికం, భావోద్వేగం, హారర్ ఈ మూడింటినీ అద్భుతంగా మిళితం చేసిన చిత్రం ఇది. లోభం వర్సెస్ త్యాగం అనే అంశం బలంగా తాకుతుంది. సొనాక్షి సిన్హాకి చాలాకాలం పాటు గుర్తుండిపోయే పాత్ర ఇది. ఈ సినిమాను భారీ బడ్జెట్, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కించినందుకు మేకర్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ భారతీయ ఆధ్యాత్మికత, పౌరాణికతను ఆధునిక హారర్ షేడ్‌లో చూపించారని కొనియాడుతున్నారు. మొదటి ఫ్రేమ్ నుంచే సినిమాలో టెన్షన్ పెరిగిపోతుందని,. సుధీర్ బాబు పోషించిన 'శివ' పాత్ర శాపం, 'ధన పిశాచిని'తో అనుబంధమైన రహస్యాలను అన్వేషించే గమనంలో సాగిందని చెబుతున్నారు.క్లైమాక్స్‌లో సుధీర్ బాబు ప్రదర్శన కెరీర్ బెస్ట్‌గా నిలిచిందని అంటున్నారు. సొనాక్షి యాక్టింగ్ భయంకరంగా, ఆకర్షణీయంగా, చెరగని ముద్ర వేసిందని చెబుతున్నారు. బీజీఎం, విజువల్ ఎఫెక్ట్స్, ప్రొడక్షన్ డిజైన్ అన్నీ టాప్ క్లాస్‌గా ఉన్నాయని ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి 'జటాధర' సూపర్ నేచురల్ యాక్షన్ థ్రిల్లర్‌తో తెలుగు సినిమాల్లో ప్రత్యేక స్థానం దక్కించుకోవడం ఖాయమని చూసిన వారు చెబుతున్నారు. చాలామంది నెటిజన్లు ఈ చిత్రానికి ఐదుకు గాను నాలుగు పాయింట్లు ఇస్తూ సూపర్ బ్లాక్‌బస్టర్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. మొత్తానికి సుధీర్‌బాబు చాలాకాలం తర్వాత బ్లాక్‌బస్టర్ అందుకున్నాడని కామెంట్లు చేస్తున్నారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463